నాగార్జునసాగర్ ఎర్త్ డ్యామ్‌పై చెలరేగిన మంటలు

సాగర్ ఎర్త్ డ్యామ్‌పై ఎగిసిపడుతున్న మంటలు

నందికొండ, మార్చి 19 : నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ఎర్త్ డ్యామ్ వద్ద బుధవారం మంటలు చెలరేగాయి. మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ప్రధాన డ్యామ్ ప్రారంభం నుంచి నీటిమట్టం సూచిక వరకు ఏర్పాటు చేసిన ఎర్త్ డ్యామ్‌కు ఎడమవైపు ఉన్న శివుడి పార్కు నుంచి వ్యూ పాయింట్ వరకు మంటలు వ్యాపించాయి. ఎర్త్ డ్యాం వెంట, శివుడి పార్కులో బాగా పెరిగిన గడ్డి ఎండలకు ఎండతో అర కిలో దూరం వరకూ విస్తరించాయి. డ్యామ్, జెన్‌కో ఎస్‌పీఎఫ్, ఎన్నెస్పీ సిబ్బంది, జెన్‌కో అగ్నిమాపక సిబ్బంది 4 గంటలు పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల్లో ప్రధాన డ్యామ్‌కు ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లు, సీసీ కెమెరాల వైర్లు పూర్తిగా కాలిపోయాయి. ఎర్త్ డ్యామ్ వెంట పెరిగిన గడ్డిని తొలగించకపోవడం, అగ్నిప్రమాదాల నివారణ చర్యలను ఎన్నెస్పీ అధికారులు చేపట్టకపోవడంతోనే ఏటా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయిని ఎన్నెస్పీ విశ్రాంత అధికారులు చెప్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

బ్లాక్ స్పాట్‌లను పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

కట్టంగూర్, మార్చి 19 : జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్‌ల వద్ద ప్రమాదాలు జరుగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశించారు. బుధవారం కట్టంగూర్ పట్టణంలోని నల్లగొండ, కురుమర్తి క్రాస్ రోడ్డు, నకిరేకల్‌లోని నగేశ్ హోటల్ సమీపంలో 65 జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు లేకపోవడంతో వాహనదారులు రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఎన్‌హెచ్‌ఏ, కాంట్రాక్ట్ కంపెనీల అధికారులు జంక్షన్ల వద్ద హైమాస్ లైట్లు, సెంట్రల్ లైటింగ్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, రంబుల్ స్ట్రిక్స్, సూచిక బోర్డులు, వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, ఎన్‌హెచ్‌ఏఐ రెసిరెండ్ ఇంజినీర్ కిషన్‌రావు, జోగేంద్రచౌదరి, కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ రాగాకృష్ణ, రాంకుమార్, సంజీవ చౌదరి, డీటీ ఆర్బీ రిటైర్ సీఐ అంజయ్య, కట్టంగూర్ ఎస్‌ఐ రవీందర్ ఉన్నారు.

వేములపల్లి :మండల కేంద్రంలో మిషన్ రోడ్ సేఫ్టీ, రూల్స్, రెస్పాన్సిబులిటీ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్పీ పాల్గొన్నారు. అనంతరం రోడ్ సేఫ్టీ కమిటీని నియమించారు. కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు ప్రసాద్, ఎస్‌ఐలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖ అధికారుల డైరీ ఆవిష్కరణ

డైరీ ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్

నీలగిరి, మార్చి19 : తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ అధికారుల అసోసియేషన్(టీజీఓ) డైరీని బుధవారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ హనీఫ్, ప్రధాన కార్యదర్శి బి.నర్సయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డాక్టర్ కేశ రవి, కృష్ణకుమారి, డీఐఓ పద్మ, ఫార్మసీ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఎస్‌ఓ కృష్ణ, గోవిందనాయక్, హెచ్‌ఈఓ పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'టీబీ ఫ్రీ ఇండియా కోసం కృషి చేయాలి'

నీలగిరి, మార్చి19 : టీబీ ఫ్రీ ఇండియాను సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకుమారి అన్నారు. బుధవారం మెడికల్ కళాశాలలో క్షయవ్యాధి నివారణపై కళాశాల కోర్‌కమిటీ త్రైమాసిక సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర, జిల్లా క్షయనివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, క్షయ నోడల్ అధికారి డాక్టర్ కార్తీక్, డాక్టర్ రవిప్రసాద్, హెడ్‌ఓడీలు పాల్గొన్నారు.

విపత్తుల నిర్వహణపై పోలీసులకు అవగాహన

అవగాన కల్పిస్తున్న ప్రొఫెసర్ ఆకుల రవి

రామగిరి, మార్చి 19: నల్లగొండలోని అన్నెపర్తి 12వ బెటాలియన్‌లో పోలీసులకు నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా బుధవారం ఎంజీయూ వాణిజ్య శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆకుల రవి 'విపత్తుల నిర్వహణ'పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్‌డీఆర్‌ఎఫ్ విభాగం విపత్తుల సమయంలో అందించే సేవలను వివరించారు. భూకంపాలు, వరదలు, ఉత్పాతాలు, సునామీలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

FORM-7
ORDER OF ATTACHMENT TO COMPEL THE APPEARANCE OF A PERSON ACCUSED
(Section 83 CrPC)

TO
M/s HANUMAN FERTILIZERS, PESTICIDES & SEEDS, Prop. Mr. K.Venkat Reddy, Hyderabad Road, Nampally (Vill. & Mandal), Nalgonda District-508 373, TS.

WHEREAS complaint has been made before me M/s HANUMAN FERTILIZERS, PESTICIDES & SEEDS, Prop. Mr. K.Venkat Reddy, Hyderabad Road, Nampally (Vill. & Mandal), Nalgonda District-508 373, TS has committed an Offence of Section 138 of NI Act punishable under Section 138 of NI Act and it has been returned to a warrant of arrest thereupon issued that the said Mr. K.Venkat Reddy, cannot be found and where it has been shown to my satisfaction that the said Mr. K.Venkat Reddy, has absconded (or is concealing himself to avoid the service of the said warrant) and thereupon a proclamation has been or is being duly issued and published requiring the said K.Venkat Reddy to appear to answer the said charge within 30 days and whereas the accused is possessed of the following property, other than land paying revenue to Government in the Village (or Town) of Nampally (Vill. & Mandal), Nalgonda District and an order has been made for the attachment thereof:

You are hereby required to attach the said property in the manner specified in clause (a) or clause (c) or both of sub-section (2) of section 83 and to hold the same under attachment pending further order of this court and to return this warrant with an endorsement certifying the manner of its execution.

Dated this............... day of............... 2025
(BY ORDER OF THE COURT)
Seal of the Court Signature
Dr. P. NAGESH, B.Sc., LL.M., Ph.D.
Smt. P. PUSHPAMALA, B.A., LL.M., Advocates
1-34, Block 'A', S-213, Green Gold Apartments, Santosh Nagar Colony, Opp. Amba Bhavani Temple, Malkajgiri, Hyderabad, **Mobile: 9394755591.**

బంధంపై కల్వర్టు నిర్మించాలి : సీపీఎం

నిడమనూరు, మార్చి 19 : వేంపాడు–గగ్గెనపల్లివారిగూడెం మధ్య బంధంపై తక్షణమే కల్వర్టు నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వేంపాడు గ్రామంలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లికంటి చంద్రశేఖర్, కుంచం శేఖర్, వెంపటి మహేశ్, నడ్డి నాగరాజు, కూడలి నాగరాజు, యాదయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి
★G.V.L. ప్రసాద్ S/o. గూడ పిచ్చయ్య, R/o. H.No. 6-1-847, BJP ఆఫీస్ ప్రక్కన, నల్లగొండ. నాకు సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ (నెం. 6500/2000) నేను నల్లగొండలోని మా ఇంటి నుండి రామగిరికి ప్రయాణిస్తుండగా పోయినది. దొరికిన వారు సంప్ర।। 9966566708
NLG

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	చౌటుప్పల్ : 9182777638

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

త్రిపురారం : వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

త్రిపురారం, మార్చి 19: వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాసీల్దార్ కార్యాలయం, కేజీబీవీని బుధవారం ఆమె తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, స్టెరిలైజేషన్ రికార్డులను ఆమె పరిశీలించారు. ఓపీ సంఖ్య పెంచాలని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పీహెచ్‌సీ భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని సిబ్బంది కోరగా అందుకు ఆమె హామీ ఇచ్చారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ పోస్టులను భర్తీ చేయాలని తాసీల్దార్‌ను ఆదేశించారు. కస్తూర్బా విద్యాలయంలో 8, 10 తరగతి విద్యార్థులకు కొద్దిసేపు పాఠాలు బోధించారు. అనంతరం పెద్ద దేవులపల్లి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ కునిరెడ్డి విజయకుమారి, తాసీల్దార్ గాజుల ప్రమీల, కేజీబీవీ ఎస్‌ఓ విజయలక్ష్మి, పీహెచ్‌సీ వైద్యులు రమావత్ శంకర్, తిరునగరి ప్రియాంక, శిరీష, ఆర్ఐ గుండెబోయిన సైదులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మోహన్‌గాంధీ, కార్యదర్శి రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

పంటల మార్పిడి చేపట్టాలి

చిట్యాల : భూగర్భ జలాలు తగ్గుతున్నందున రైతులు వచ్చే సీజన్ నుంచి రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం ఆమె చిట్యాలలోని కొంతం సత్తిరెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రైతు సాగు చేస్తున్న పంటల వివరాలను తెలుసుకున్నారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ ఇన్‌చార్జి అధికారి అనంతరెడ్డి, ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, ఏఓ పగిడిమర్రి గిరిబాబు, డీటీ విజయ, హార్టికల్చర్ ఆఫీసర్ శ్వేత ఉన్నారు.

మెడికల్ కళాశాలలో పోస్టుల భర్తీకి 25న ఇంటర్వ్యూలు

నీలగిరి, మార్చి19 : నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బోధనా సిబ్బంది నియామకం ఈ నెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు ప్రొఫెసర్ పోస్టులు, 16 అసోసియేట్ ప్రొఫెసర్లు, 15 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 12 సీనియర్ రెసిడెంట్, 13 ట్యూటర్లను కాంట్రాక్టు పద్ధతిలో నియమించనున్నట్లు చెప్పారు. అర్హత, ఆసక్తి గల వారు వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. వివరాలకు https://nalgonda.telangana.gov.in, www.gmcnalgonda.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

పేకాడుతున్న నలుగురి అరెస్ట్

త్రిపురారం, మార్చి 19: పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ వై.ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ.13,200 నగదు, మూడు సెల్‌ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

మానవ అక్రమ రవాణా నియంత్రణపై శిక్షణ

శాలిగౌరారం మార్చి 19 : మానవ అక్రమ రవాణా నియంత్రణపై మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో బుధవారం వీఓఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం మోహన్‌రెడ్డి, ఎన్‌జీఏ అశ్రీత, జిల్లా కోఆర్డినేటర్ శోభారాణి, ఏపీఎం రాములు పాల్గొన్నారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

మిర్యాలగూడ రూరల్, మార్చి19 : మండలంలోని టీక్యాతండాలో మూతపడిన తౌడు ఆయిల్ మిల్లు కార్యాలయంలో ఈ నెల 17న సామగ్రి చోరీ చేసిన వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్‌ఐ లక్ష్మణ్ తెలిపారు. బుధవారం టీక్యాతండాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అదే గ్రామానికి చెందిన ధీరావత్ నిఖిల్‌ను పట్టుకొని విచారించగా చోరీకి పాల్పడినట్లు అంగీకరించాడని పేర్కొన్నారు.

పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

నల్లగొండ సిటీ మార్చి 19 : కనగల్ మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా 2023–24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన అంశాల ఆధారంగా ఐదుగురు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐదుగురు ఏటీఏలకు అధికారులు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ నవీన్‌కుమార్, అంబుడ్స్‌మెన్ ఎండీ గౌరి, విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీడీఓ జయరాం, ఎంపీఓ సుమలత, ఏపీఓ సుధాకర్ పాల్గొన్నారు.

వరుసగా ఐదు వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

చిట్యాల, మార్చి 19 : జాతీయ రహదారిపై పెద్ద కాపర్తి స్టేజీ వద్ద మంగళవారం రాత్రి ఐదు వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. దాంతో ఇద్దరికి గాయాలు కాగా.. వాహనాలు ధ్వంసమయ్యాయి. పెద్దకాపర్తి స్టేజీ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం కోసం పనులు జరుగుతుండగా విజయవాడవైపు వెళ్లే వాహనాలను సర్వీసు రోడ్డులో మళ్లించారు. ఈ క్రమంలో ఆర్‌టీసీ బస్సు, ట్రావెల్స్, లారీ, ట్రాలీ, కారు ఒకదానికి ఒకటి వెనుక నుంచి ఢీ కొన్నాయి.

వ్యక్తి ఆత్మహత్య

మిర్యాలగూడ, మార్చి 19: ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం రాత్రి పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భాగ్యనగర్ కాలనీకి చెందిన ముడావత్ నాగు(35), ప్రియ దంపతుల మధ్య కొంత కాలంగా మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. మంగళవారం సాయంత్రం ప్రియ తన కూతురిని ట్యూషన్ నుంచి ఇంటికి తీసుకొచ్చేందుకు వెళ్లింది. తిగిరి ఇంటికి వచ్చి చూసే సరికి నాగు చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. ఆమె స్థానికుల సాయంతో అతడిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే నాగు మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ అతడి పంతులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ నాగార్జున తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒకరు మృతి

మిర్యాలగూడ రూరల్,మార్చి19 : విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని జంకుతండా శివారు పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం చోటు చేసుకొంది. రూరల్ ఎస్‌ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెంటాద్రిపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి పవన్‌కళ్యాణ్(19), పూజ దుర్గయ్య గ్రామంలోని ఆర్‌ఎస్ గోదాంలో తాత్కాలిక ప్రాతి పదికన పని చేస్తున్నారు. మధ్యాహ్న సమయంలో వారిద్దరు గోదాం కాంపౌండ్ వెలుపల క్రికెట్ ఆడేందుకు గోదాం గోడ ఎక్కి దూకే క్రమంలో చెట్టుకొమ్మను పట్టుకొన్నారు. ఆ కొమ్మ కాంపౌండ్ పైభాగాన ఉన్న 33 కేవీ విద్యుత్ లైన్‌కు తాకి ఉండడంతో వారు విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయారు. పవన్ కళ్యాణ్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందగా, గాయపడిన దుర్గయ్యను స్థానికులు నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలి

- రైతుసంఘం నాయకులు

మాడ్గులపల్లి, మార్చి 19: ఏఎమ్మార్పీ వరద కాల్వ ద్వారా సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలని రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని దాచారం గ్రామంలో వరద కాల్వను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం వరద కాల్వ ద్వారా నీటిని అందించకపోవడంతో మండలంలోని దాచారం, నారాయణపురం, కన్నెకల్‌తోపాటు చాలా గ్రామాల్లో రైతులు సాగుచేసిన వందలాది ఎకరాల వరి పంట ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే మరింత పంట ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆయన వెంట నాయకులు పుల్లెంల శ్రీకర్, దేవిరెడ్డి మల్లారెడ్డి, వెంకటాచారి, జూకూరి నాగయ్య, దయాకర్‌రెడ్డి ఉన్నారు.

మోడల్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తులు

రామగిరి, మార్చి 19: మోడల్ స్కూల్లో 6వ తరగతిలో పూర్తి సీట్లకు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ భిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. దరఖాస్తు చేసిన విద్యార్థులు ఏప్రిల్ 27న పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గజవెల్లికి రాష్ట్రస్థాయి నాటక ప్రదర్శనలో ద్వితీయ బహుమతి

రామగిరి, మార్చి 19: పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో కోదాడలో ఈ నెల 16 నుంచి 18 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో సంఘం నల్లగొండ మండల అధ్యక్షుడు గజవెల్లి సత్యం ద్వితీయ బహుమతి సాధించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన సమావేశంలో సత్యంను ఘనంగా సన్మానించారు.

ఓటరు జాబితాలలో మార్పులు, చేర్పులకు సహకరించాలి : ఆర్డీఓ అశోక్‌రెడ్డి

నీలగిరి, మార్చి19 : ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలని నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి కోరారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో నల్లగొండ నియోజకవర్గం ఓటరు జాబితాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి, బక్కా పిచ్చయ్య, పోతెపాక సాంబయ్య, తాసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కొండమల్లేపల్లి, మార్చి 19 : యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ రామ్మూర్తి పిలుపునిచ్చారు. ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షహీద్ భగత్‌సింగ్ స్మారక యువజన ఉత్సవాల పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు జెల్లెఇద్దిరాములు, బుడిగ వెంకటేశ్, పొట్ల రాకేశ్, దున్నం రవి, రమావత్ రాజేశ్, ఉప్పల గణేశ్, లతానియల్ పాల్గొన్నారు.

గ్రామ పోలీస్ అధికారుల నియామకం

కట్టంగూర్, మార్చి 19 : మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ శరత్‌చంద్ర పవర్ ఆదేశాల మేరకు మండలంలోని 22 గ్రామాలకు గ్రామ పోలీస్ అధికారులను నియమించినట్లు ఎస్‌ఐ ఎం.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు గ్రామ పోలీసు అధికారులకు సహకరించాలని కోరారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై రాయితీని వినియోగించుకోవాలి : కమిషనర్

హాలియా, మార్చి 19 : 2020లో ఎల్‌ఆర్‌ఎస్ నమోదు చేసుకున్న ప్లాట్ల యజమానులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 25 శాతం వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. బుధవారం ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించిన వారికి 25 శాతం రాయితీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతిలేని లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురి అరెస్ట్

నీలగిరి, మార్చి19 : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురిని అరెస్ట్ చేసినట్లు టూటౌన్ ఎస్‌ఐ సైదులు తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్లు బైపాస్ రోడ్డు సమీపంలో మద్యం సేవిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. వారిని స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదు : బీఆర్‌ఎస్వీ

చందంపేట(దేవరకొండ), మార్చి 19 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే భవిష్యత్ తరాలకు ప్రభుత్వవిద్య అందని ద్రాక్ష అవుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేజీ టు పీజీ గురుకుల విద్య ప్రస్తావన బడ్జెట్‌లో లేకపోవడం శోచనీయమని అన్నారు.

గణితంపై విద్యార్థులకు అవగాహన

రామగిరి, మార్చి19 : నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో బుధవారం కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శివనాడు యూనివర్సిటీ న్యూఢిల్లీ ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మ్యాథమెటిక్స్ కాన్సెప్ట్ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, క్రిటికల్ థింకింగ్ స్కిల్స్, లాజికల్ రీజనింగ్ నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నకరేకల్, మార్చి 19 : కట్టంగూర్ మండలం బొల్లేపల్లి గ్రామానికి చెందిన పుట్ట నర్సింహ, లక్ష్మి దంపతుల ముగ్గురు పిల్లలు మానసిక వైకల్యంతో బాధ పడుతున్నారు. వారి చికిత్స కోసం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం రూ.15,500 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేశ్, కర్నాటి నరేశ్, బండారి నర్సింహ, శేషగిరి, గుండు విక్రమ్, పామనగుండ్ల ఉపేందర్, అబ్బగోని సాయికుమార్, రాజు పాల్గొన్నారు.

యరగండ్లపల్లిలో చెలరేగిన మంటలు

మర్రిగూడ, మార్చి 19 : మండలంలోని యరగండ్లపల్లిలో గల ముత్యాలమ్మ ఆలయ సమీపంలో బుధవారం రోడ్డు వెంట పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. గ్రామంలోని ఇండ్ల వైపు మంటలు వ్యాపిస్తుండటంతో స్థానికులు డయల్ 100కు కాల్ చేశారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు ఫైరింజన్ వచ్చి మంటలను ఆర్పి వేసింది.

ఎన్జీలో వికసిత్ భారత్ ప్రారంభం

రామగిరి, మార్చి 19: నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో బుధవారం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ ఎంజీ యూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి, జలసాధన సమితి వ్యవస్థాపకుడు దుశ్చర్ల సత్యనారాయణతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వికసిత్ భారత్ కోఆర్డినేటర్ శివ, పర్యావరణ వేత్త మిట్టపల్లి సురేశ్‌గుప్త, ఐబీసీ నిర్వాహకురాలు ఏచూరి శైలజ, ప్రిన్సిపాల్ ఉపేందర్, జిల్లా యువజన అధికారి ప్రవీణ్ సింగ్ పాల్గొన్నారు.

మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్

కాంగ్రెస్ పాలనలో మళ్లీ నీటి కష్టాలు

- బీఆర్‌ఎస్ హయాంలో సాగునీటికి ఢోకా లేదు
- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

పెద్దవూర, మార్చి 19 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ హయాంలో సాగునీటికి ఢోకా లేదని, ఒక్క పంట కూడా ఎండకుండా నీటిని విడుదల చేసి ఆదుకున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. పెద్దవూర మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కాంట్రాక్టర్ పల్లా మోహన్‌రెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా ఆయన మృతదేహానికి బుధవారం జగదీశ్‌రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ మోహన్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, కాంట్రాక్టర్ అయినప్పటికీ తెలంగాణ వస్తేనే న్యాయం జరుగుతుందని పోరాటాలు చేశారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతంలో సాగునీటి విషయంలో పోరాటాలు చేసిన ఘనత మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. మోహన్‌రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాకముందు ఎన్నిసార్లు సాగర్‌కు నీళ్లు వచ్చినా తెలంగాణ ప్రాంతంలో మొదటి పంటకే నీళ్లు వచ్చాయే కానీ రెండో పంటకు రాలేదన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో వరుసగా 17 పంటలకు ఇచ్చింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. సాగర్‌లో మన హక్కులను మనం కాపాడుకున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ సాగు, తాగునీటి కష్టాలు వచ్చాయని, సాగర్ నుంచి ఆంధ్రాకు నీటిని తరలించుకుపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆయన వెంట ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్, మాజీ ఎంపీపీ చెన్ను అనూరాధ సుందర్‌రెడ్డి, అల్లి పెద్దిరాజుయాదవ్, మేరెడ్డి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్యాయాదవ్, నాయకులు రమావత్ రవికుమార్, పుల్లారెడ్డి, వెంకటయ్య, చిరంజీవి, లక్ష్మణ్, రాఘవరెడ్డి, నాగరాజు ఉన్నారు.

ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు

రామగిరి, మార్చి 19: కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ కార్యకర్తలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 21న పీహెచ్‌సీల ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ సలీం, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.మహేశ్వరి, కార్యదర్శి టి.వెంకటమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాధికారం ద్వారానే హక్కుల సాధన

- మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్ల పల్లి రవి

నగేశ్‌కు నియామకపత్రం అందిస్తున్న తాళ్లపల్లి రవి

మిర్యాలగూడ, మార్చి 19: ఎస్సీ వర్గీకరణ కాకుండా రాజ్యాధికారం ద్వారానే హక్కులను సాధించుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో మాలల ఆత్మగౌరవ సభ నిర్వహించారు. సభలో సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. దళితుల రిజర్వేషన్లు ప్రభుత్వం 15 నుంచి 25 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం మాల, మాదిగలను విడగొట్టిందన్నారు. ప్రస్తుతం తెలంగాణాలో మాలల, మాదిగల జనాభా శాతాన్ని లెక్కగట్టి ఎవరు ఎంత లబ్ది పొందారో బహిర్గతం చేసిన తర్వాతే రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం మాలమహానాడు జిల్లా అధ్యక్షుడిగా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన బొప్పని నగేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు, రిటైర్డ్ ప్రొఫెసర్ ఏకుల రాజారావు, మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, నాయకులు శౌరి, రాజ్‌కుమార్, లక్ష్మణ్, గాజుల పున్నమ్మ, ధనమ్మ, వేణు, చింతపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయం

- వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి

స్వరాజ్యం చిత్రపటానికి పూల మాల వేస్తున్న వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, వైద్యులు

నీలగిరి, మార్చి19 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జీవితం అందరికీ ఆదర్శనీయమని నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్వరాజ్యం మూడో వర్ధంతి సందర్భంగా ఆమె మనువడు ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యావతి ఆస్పత్రిలో నిరుపేద మహిళకు ఉచితంగా మోకీలు మార్పిడి ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆమె వర్ధంతి సందర్భంగా ఉచిత ఆపరేషన్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. అంతకు ముందు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సత్యావతి ఆస్పత్రి నిర్వాహకుడు డాక్టర్ రామ్‌మనోహర్, ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జి పుచ్చకాయల నర్సిరెడ్డి, వన్‌టౌన్ ఎస్‌ఐ శంకర్, డాక్టర్ చైతన్య, సంపద, సత్యనారాయణ పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడితే కఠిన చర్యలు : ఆర్డీఓ

కట్టంగూర్, మార్చి 19 : తప్పుడు ధ్రువపత్రాలు, నకిలీ సర్టిఫికెట్లతో అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ ఆర్డీఓ యారాల అశోక్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని చెర్వుఅన్నారం రెవెన్యూ పరిధిలో 6.18 ఎకరాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం తాసీల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. కార్యక్రమంలో తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, డీటీ సుకన్య, బాధి తులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : సీడీపీఓ

త్రిపురారం, మార్చి 19: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ చంద్రకళ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. ప్రీస్కూల్ యాక్టివిటీపై ఆరా తీశారు. 6వ నెల నుంచి 3 సంవత్సరాల పిల్లల వరకు బాలామృతం తినిపించాలని సూచించారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్ నాతి శైలజ, సిబ్బంది ఉన్నారు.

ప్రాథమిక స్థాయి నుంచే పోటీతత్వం పెంపొందించుకోవాలి : డీఈఓ భిక్షపతి

నార్కట్‌పల్లి, మార్చి 19 : ప్రాథమిక విద్య విద్యార్థుల జీవితంలో పునాది వంటిదని, ఆ స్థాయి నుంచే చదువులో పోటీతత్వం పెంపొందించుకోవాలని డీఈఓ భిక్షపతి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతులకు బుధవారం కాంప్లెక్స్ స్థాయి టాలెంట్ టెస్టులు నిర్వహించారు. మొత్తం 78 మంది విద్యార్థులు పాల్గొనగా 26 మంది విజేతగా నిలిచారు. కార్యక్రమంలో ఎంఈఓ నరసింహ, హెచ్‌ఎం డి. రాములు, టీచర్లు పాల్గొన్నారు.

శ్రీనిధి బకాయిలు పూర్తిగా చెల్లించాలి : మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడటౌన్, మార్చి19: శ్రీనిధి బకాయిలను ఈ నెల 31లోగా పూర్తిగా చెల్లించేలా రిసోర్స్ పర్సన్లు చొరవ చూపాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మెప్మా రిసోర్స్‌పర్సన్ల సమావేశంలో శ్రీనిధి జోనల్ మేనేజర్ అనంతకిశోర్, రీజినల్ మేనేజర్ శ్రీలేఖతో కలిసి మాట్లాడారు. శ్రీనిధి బకాయిలను వెంటనే రికవరీ చేయాలని ఆదేశించారు.